నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నిజామాబాద్-కామారెడ్డి
గురువారం | డిసెంబర్ 07, 2023 | www.navatelangana.com

అంబేద్కర్ కృషితోనే అందరికీ సమాన హక్కులు


నివాళి అర్పిస్తున్న హన్మంత్ షిండే

నవతెలంగాణ-బిచ్కుంద

రాజ్యాంగంలో అన్ని వర్గాల వారికి సమాన హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్‌కు దక్కుతుందని జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 67 వర్ధంతి సందర్భంగా బిచ్కుంద మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ లో అంబేద్కర్ విగ్రహానికి షిండే పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ సంఘ సంస్కర్త అని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ శ్రీహరి రాజు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటరావు దేశాయ్, నాయకులు రామచందర్, డాక్టర్ రాజు, బొమ్మల లక్ష్మణ్, చేతన్, గణేష్ గొండా, మల్లికార్జున్ పటేల్, హనుమంతరావు కార్యకర్తలు, నాయకులు ఉన్నారు.

ఎమ్మెల్యే నివాళి


అంబేద్కర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-కామారెడ్డి

బీజేపీ కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళి అర్పించారు. కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికవేత్త, న్యాయ కోవిదుడు, రాజనీతిజ్ఞుడు అని భారత ప్రభుత్వం అతనికి భారతరత్న బిరుదునిచ్చి గౌరవించింద న్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి మున్సిపల్ బిజెపి కౌన్సిలర్లు, జిల్లా, మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.


పార్టీ మారుదామా.. అవిశ్వాసం పెడదామా..?

- జడ్పీటీసీల రహస్య మీటింగ్
- 8న జడ్పీ సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-రామారెడ్డి

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల తర్వాత జిల్లాలో, రాజకీయ సమీకరణాలు అతివేగంగా మారుతున్నాయి. కాంగ్రెస్ పూర్తి స్థాయి మెజారిటీతో రాష్టంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో కామారెడ్డి జిల్లాలోని పలువురు జట్పీటీసీలు 15 నుండి 20 మంది రహస్య ప్రదేశంలో ఓ కాంగ్రెస్ జెడ్పిటిసి ఆధ్వర్యంలో సమావేశమై నట్లు విశ్వాసనీయ సమాచారం. పార్టీ మారుదామా...? అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెడదామా అనే అంశాలపై చర్చ జరిగినట్లు తెలుస్తుంది. ఒకవేళ అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెడితే, చైర్మన్, వైస్ చైర్మన్‌ను కూడా నిర్ణయించుకున్నట్టు సమాచారం. 8వ తేదీనా జడ్పీ మీటింగ్ ఉండటంతో వీరి రహస్య మీటింగ్‌కు ప్రాధాన్యత సంతరించుకుంది.

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 22 మంది జడ్పీటీసీలు ఉన్నారు.



వీరిలో 20 మంది బీఆర్ఎస్ నుంచి ఎన్నికవగా, ఇద్దరు కాంగ్రెస్ నుంచి ఎన్నికైయ్యారు. అయితే ఇటీవల దోమకొండ జడ్పీటీసీ తిరిగి కాంగ్రెస్‌లో చేరిన విషయం విధితమే. దీంతో ప్రస్తుతం బీఆర్ఎస్ జడ్పీటీసీ సంఖ్య 19 కాగా, కాంగ్రెస్ నుంచి ముగ్గురు ఉన్నారు. అయితే ప్రస్తుతం రాష్ట్రంలో అధికార మార్పిడి జరగిన వెంటనే.. జడ్పీటీసీలు మూకుమ్మడిగా సమావేశం అవ్వడం హాట్ టాపిక్‌గా మరింది.

రాష్ట్రంలో అధికారం కోల్పోయి, లోపాలను, ఓటమికి గల కారణాలను పునర్ సమీక్షించుకుంటున్న సమయంలో బిఆర్ఎస్ పార్టీకి ఈ పరిణామం జిల్లాలో కోలుకోలేని ఎదురు దెబ్బ అని చెప్పవచ్చు. ముమ్ముందు ఇంకెన్ని రాజకీయ చిత్ర విచిత్రాలు చూడాల్సి వస్తుందో.

ఈదర.. చలి

- రెండురోజులుగా ముసుగేసిన ముసురు
- తుఫాన్ ప్రభావంతో చల్లటి వాతావరణం


ముసుగేసిన ముసురు

నవతెలంగాణ-కంఠేశ్వర్/రామారెడ్డి

తూఫాన్ ప్రభావంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రెండు రోజులుగా వాతావరణం మారింది. మబ్బుపట్టి చల్లగా మారడంతో వణుకు పడుతుంది. దీంతో ఇంటి నుంచి బయటకు వచ్చేందుకు జనం జంకుతున్నారు. స్వెట్టర్లు, తలకు టోపిలు ధరించే బయటకు వస్తున్నారు. వాటిని కొనుగోలు చేసేందుకు సైతం బారులు తీరుతున్నారు. దీంతో గిరాకీ పెరిగింది. చలితీవ్రతకు తోటు చిరుజల్లులు సైతం కురుస్తు న్నాయి. కనీష్ట ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోయాయి. మరోరోజు సైతం ఇదే విధంగా వాతావరణం ఉంటుందని వాతావరణ శాఖ అధికారి ప్రతాప్ తెలిపారు.

రామారెడ్డి : తుఫాన్ ప్రభావంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మబ్బుపట్టి చల్లని ఈదురుగాలులు వీస్తున్నాయి. మంగళ, బుధవారంలో వాతావరణం మబ్బులతోపాటు చిరుజల్లులు కురుస్తూ, చలి తీవ్రత పెరిగింది. దీంతో ఎక్కువ మంది ఇండ్లకే పరిమితమవుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు ఇంటి నుంచి బయటకు రావడం లేదు. పిల్లలను స్కూల్‌కు పంపేందుకు తల్లిదండ్రులు వెనకడుగువేస్తున్నారు.





మదన్‌మోహన్‌రావ్‌కు ఐటీశాఖ మంత్రి ఇవ్వాలి

నవతెలంగాణ-లింగంపేట్

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావుకు మంత్రివర్గంలో ఐటీ శాఖ మంత్రి పదవి ఇవ్వాలని మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు దశరథ్ నాయక్ అధిష్టానాన్ని కోరారు. బుధవారం పార్టీ శ్రేణులతో కలసి లింగంపేట లోని కాంగ్రెస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటి శాఖ మంత్రి పదవిని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌కు ఇవ్వాలని అన్నారు. వివిధ దేశాలలో ఐటి పరిశ్రమలు ఉన్నాయని, ఐటీ రంగంలో ఆయనకు అనుభవం ఉందన్నారు. ఐటీ శాఖ మంత్రి పదవి ఇస్తే.. న్యాయం చేయగలుగుతారని, ఐటీ రంగాన్ని మరింత విస్తరిస్తారని తెలిపారు. విదేశాల నుంచి ఐటీ కంపెనీలతో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టిస్తాడని, కావున అధిష్టానం పరిశీలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రీతంకు కృతజ్ఞతలు తెలిపిన మద్దెల

నవతెలంగాణ-సదాశివనగర్

ఎస్సీ సెల్ రాష్ట్ర విభాగం అధ్యక్షుడు ప్రీతంకు బుధవారం కామారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మద్దెల బాగయ్య హైదరాబాద్‌లో కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో ఎన్నికల సమయంలో ఎస్సీ జిల్లా అధ్యక్షులతో పని చెయించి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు కోసం కృషి చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి నట్లు తెలిపారు.

మనువాద భావజాలాన్ని ఓడించాలి

- అంబేద్కర్‌కు నివాళి అర్పించి సీపీఐ(ఎం) పిలుపు


అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పించి నినాదాలు చేస్తున్న సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

మనువాద భావజాలాన్ని ఓడించాలని సీపీఐ(ఎం) నాయకులు పిలుపునిచ్చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పార్టీ ఆధ్వర్యంలో నగరంలోని స్థానిక పులాంగ్ చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు మాట్లాడుతూ కులాల మధ్య వ్యత్యాసాలను తగ్గించటంతో పాటు ప్రజలందరికీ సరైనటు వంటి ఫలాలను అందటం కోసం మనువాదాన్ని ఎదిరించి అందరికీ సమాన త్వాన్ని కల్పిం చటం కోసం భారత రాజ్యాంగాన్ని దేశ పౌరులకు అందించిన మహా వ్యక్తి డాక్టర్ అంబేద్కర్ అని అన్నారు. భారత పాలకులు భారత రాజ్యాం గాన్ని ఆమల జరుపకుండా సమాజంలో వ్యత్యా సాలను కొనసాగించటం కోసం మనువాద సిద్ధాం తాన్ని ఆచరించే పద్ధతుల్లో విధానాలను కొనసాగిం చటం వల్ల కులాల పేరుతో మతాల పేరుతో ప్రజలను విభజిస్తూ వైశ్యామ్యాలను రెచ్చగొట్టే విధంగా మత్తత్వ భావుజాలాన్ని పెంచడం కోసం ప్రయత్నిస్తున్నట్టు తెలిపారు. మతతత్వ భావజా లానికి వ్యతిరేకంగా ప్రజలందరూ సంఘటి తంగా మనువాదాన్ని ఎదిరించాలని అప్పుడే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయం నెరవేరుతుందని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్రాములు, నూర్జహాన్, జిల్లా కమిటీ సభ్యులు పిసూరి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నీ అంతు చూస్తా

- మాచారెడ్డి ఎంపీటీసీ వినోద ప్రభాకర్‌కు ఫోన్‌లో షబ్బీర్‌అలీ తమ్ముడు బెదిరించినట్టు వాయిస్‌కాల్ హల్‌చల్
- నయీంతో ప్రాణభయం ఉంది : ఎంపీటీసీ

నవతెలంగాణ-మాచారెడ్డి



'మా ప్రభుత్వమే ఉంది. నీ అంతు చూస్తా.. ఆగు.. ఇప్పుడే నీ ఇంటికి కానిస్టేబుల్‌ను పంపిస్తా' అంటూ మాచారెడ్డి ఎంపీటీసీని మాజీ మంత్రి షబ్బీర్‌అలీ తమ్ముడు నయీం బెదిరించినట్టు వాయిస్‌కాల్ రికార్డింగ్ జిల్లాలో బుధవారం వైరల్ అయింది. షబ్బీర్ అలీ తమ్మునితో తమకు ప్రాణ భయం ఉందని మాచారెడ్డి ఎంపిటిసి రావుల వినోద ప్రభాకర్ దంపతులు వాపోయారు. తమను బెదిరించిన ఘటనపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వెళ్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల క్రితం తాను కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లోకి వచ్చానని, ఆ విషక్షీం ప్రస్తుతం గుర్తుచేస్తూ షబ్బీర్ అలీ తమ్ముడు నయీమ్ తమకు ఫోన్ చేసి బెదిరించి నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నాడని, బూతుల తప్ప ఇంకో విషయం మాట్లాడడం లేదని వాపోయారు. షబ్బీర్ అలీకి మంత్రి పదవి రాకముందే అతని తమ్ముడు ఈ విధంగా గుండాయిజం చేస్తే మంత్రి పదవి వస్తే ఇంకా ఎలా చేస్తాడని ఆవేదన వ్యక్తం చేశారు. నయీంతో తమకు ప్రాణ భయం ఉందని పేర్కొన్నారు.

అర్హులైన రైతులందరికీ లక్ష రుణమాఫీ చేయాలి

- జిల్లా పరిషత్ సమావేశంలో జెడ్పి చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

రైతాంగ ప్రయోజనాలను కాపాడడమే పరమావధిగా వివిధ శాఖల అధికారులు అంకితభావంతో కృషి చేయాలని జెడ్పి చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు సూచించారు. అర్హులైన రైతులందరికీ రూ.లక్ష రుణమాఫీ అమలు జరిగేలా చూడాలని కోరారు. బుధవారం జెడ్పి చైర్మన్ అధ్యక్షతన జిల్లా పరిషత్ మీటింగ్ హాల్ లో జరిగిన సర్వసభ్య సమావేశంలో అదనపు కలెక్టర్ చిత్రామిశ్రా తదితరులు పాల్గొన్నారు. ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన ములుగు జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీష్‌కు నివాళులర్పించారు. సభ ప్రారంభం కాగానే స్థానిక జెడ్పి చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు ప్రతిపాదన మేరకు జెడ్పి సభ్యులు, అధికారులు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. అనంతరం ఎజెండాలోని వివిధ అంశాలపై చర్చ జరుగగా, వ్యవసాయ, అనుబంధ శాఖల పనితీరుపై ముందుగా సమీక్షించారు. రైతులకు రుణమాఫీ చేయాలని సభ్యులు కోరగా, అర్హులైన వారందరికీ రూ. లక్ష రుణమాఫీ ద్వారా ప్రయోజనం చేకూరేలా చొరవ చూపాలని సంబంధిత వ్యవసాయ అధికారులతో పాటు, లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ ను జెడ్పి చైర్మన్ విఠల్‌రావు సూచించారు.


మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు

కాగా, ఈసారి ఖరీఫ్ లో జిల్లాలో సుమారు నాలుగు లక్షల ఎకరాలలో వరి పంట సాగు చేయగా, 12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చిందని పౌరసరఫరాల శాఖ అధికారులు సమావేశంలో సభ్యుల దృష్టికి తెచ్చారు. ఇందులో సుమారు 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించుకుని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. అయితే ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర కంటే ప్రైవేట్ మార్కెట్లో వ్యాపారులు కొంతమేర ఎక్కువ ధర చెల్లించడంతో అనేకమంది రైతులు వారికి పంటను విక్రయించారని అన్నారు. దీంతో కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే సేకరించగలిగామని తెలిపారు. ధాన్యం విక్రయించిన 50,732 మంది రైతుల ఖాతాల్లో 80 శాతం మేర 714 కోట్ల రూపాయలను జమ చేసినట్టు తెలిపారు. మరో వారం రోజుల్లో మిగతా 20 శాతం బిల్లుల చెల్లింపులు పూర్తి చేస్తామని అన్నారు. అదేవిధంగా రైసు మిల్లులకు కేటాయించిన లెవీ లక్ష్యంలో 92 శాతం సీఎంఆర్ సేకరణ పూర్తయ్యిందని, ఈ నెలాఖరు వరకు పూర్తి స్థాయిలో సేకరిస్తామని సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ జగదీశ్ సభ్యుల దృష్టికి తెచ్చారు. కొత్త రేషన్ కార్డుల గురించి సభ్యులు ప్రస్తావించగా, ప్రభుత్వం నుండి ఉత్తర్వులు అందిన వెంటనే దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి రేషన్ కార్డులు మంజూరు చేయనున్నట్టు డీఎస్ఓ చంద్రప్రకాష్ వివరణ ఇచ్చారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా 259 రేషన్ షాపుల ద్వారా సుమారు 4,51,200 పైచిలుకు కార్డుదారులకు రేషన్ బియ్యం పంపిణీ చేస్తునట్టు వెల్లడించారు. ఆసరా పెన్షన్ల వయోపరిమితి 57 సంవత్సరాలకు తగ్గించిన మేరకు కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి పెన్షన్ మంజూరు చేసేలా ప్రభుత్వానికి నివేదించాలని సమావేశంలో సభ్యులు కోరారు. పశుసంవర్ధక శాఖ ద్వారా చేపడుతున్న గోపాలమిత్ర నియామకాల్లో స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన చోట తక్షణమే నైట్ వాచ్ మెన్లు, అటెండర్లను నియమించి బడులలో సామాగ్రికి భద్రత కల్పించాలని డీ.ఈ.ఓకు సూచించారు. వైద్యారోగ్య శాఖపై చర్చ సందర్భంగా, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేస్తూ, మెరుగైన వైద్య సేవలు అందేలా పర్యవేక్షణ జరపాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ సుదర్శన్ కు జెడ్పి చైర్మన్ విఠల్‌రావు ఆదేశించారు.

ఏ.ఎన్.ఎంలు, ఆశా కార్యకర్తలచే ఇంటింటి సర్వే జరిపించి సీజనల్ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్న వారిని గుర్తించి అవసరమైన మందులు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ గోవింద్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, ఆయా మండలాల జెడ్పిటిసి లు, ఎంపీపీలు పాల్గొన్నారు.


హాజరైన అధికారులు, సభ్యులు

వెనుకబడిన జుక్కల్ నియోజకవర్గానికి మంత్రి పదవి కేటాయించాలి

- మాజీ ఎమ్మెల్యే గంగారాంను తిరిగిపార్టీలోకి చేర్చుకోవద్దు
- మండలాల్లో కాంగ్రెస్ నాయకుల సమావేశం.. హై కమాండ్‌కు విన్నవించేందుకు నిర్ణయం

నవతెలంగాణ-మద్నూర్/జుక్కల్/బిచ్కుంద

మారుమూల వెనుకబడ్డ జుక్కల్ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యేలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో సైతం మంత్రి పదవి పొందలేదని, కావున ఈసారి మంత్రి పదవి కేటాయించాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా మంత్రి పదవి నోచుకోని నియోజకవర్గ జుక్కల్ నియోజకవర్గం అని ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యావంతుడైన జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మికాంతారావుకు మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. మద్నూర్, డోంగ్లి మండలాల కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మద్నూర్ మండల కేంద్రంలో బుధవారం సమావేశమైయ్యారు. జుక్కల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పార్టీ సీనియర్ నాయకుడు కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేస్తూ సస్పెండ్ అయిన గంగారాంను మళ్లీ పార్టీలోకి తీసుకోవద్దని కోరారు. అలాగే తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టే రేవంత్ రెడ్డిని కలిసేందుకు ఇరు మండలాల నాయకులం హైదరాబాదుకు వెళ్లి ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలుపుతూ వెనుకబడ్డ జుక్కల్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని ఈ నియోజకవర్గాన్ని ముఖ్యమంత్రి దత్తత తీసుకోవాలని విజ్ఞప్తి చేసేందుకు వెళ్లనున్నట్టు తెలిపారు.

ఈ సమావేశంలో ముందుగా పార్టీని గెలిపించుకొని అధికారం లోకి తీసుకువచ్చినందుకు నాయకు లు కార్యకర్తలు కృషికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసుకున్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ పెద్దలు నాయకులు మద్నూర్ మండలం లోని మేనూర్ గ్రామ సర్పంచ్ విట్టల్ లేకరులతో మాట్లాడుతూ పైన తెలిపిన వివరాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి జి సాహెబ్ రావు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు హనుమాన్లు, స్వామి, యువ నాయకుడు రామ్ పటేల్, కోడిచెర్ల గ్రామ సర్పంచ్ సంతోష్ పటేల్, సంజు కొండ గంగాధర్ కొండ రాజు తదితరులు పాల్గొన్నారు.


మద్నూర్‌లో మాట్లాడుతున్న మేనూర్ సర్పంచ్ విఠల్

జుక్కల్ నియోజకవర్గానికి మంత్రి పదవి ఇవ్వాలి

జుక్కల్ : జుక్కల్ నియోజకవర్గానికి మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కోరారు. గురువారం మండల కేంద్రంలో మండల వర్కింగ్ ప్రసిడెంట్ పెద్ద ఎడ్గి సర్పంచ్ వినోద్ అధ్వర్యంలో నాయకులు సమావేశం ఏర్పాటు చేసిన మంత్రి పదవి ఇవ్వాలని అకాంక్షించారు. నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి దళిత నియో జకవర్గాన్ని ఎవరూ పట్టించుకోలేదని, ప్రభుత్వాలు మారిన మంత్రి పదవి మాత్రం వరించడం లేదని తెలిపారు. ఈసారైన నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత్‌రావ్‌కు మంత్రి పదవి ఇచ్చి మారుమూల ప్రాంతానికి మరింత అభివృద్ధికి కృషి చేయాలని కోరుతున్నారు. మంత్రి పదవి కేటాయిస్తే.. చరిత్రలో కాంగ్రెస్ పార్టీకి గుర్తింపు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విండో డైరెక్టర్ విఠల్ పటేల్, సర్పంచులు దేవిదాస్, సాయులు, మాజీ ఎంపిటిసి ఇమ్రాన్ ఖాన్, నాయకులు రెహమాన్, హనుమారెడ్డి పాల్గొన్నారు.

బిచ్కుంద : వెనుకబడిన జుక్కల్ నియోజకవర్గం నుండి గెలుపొందిన ఎమ్మెల్యేలకు ఇప్పటివరకు మంత్రి పదవి దక్కలేదని నూతనంగా గెలుపొందిన ఎమ్మెల్యే తోటలక్ష్మీకాంతరావుకు మంత్రి పదవి ఇవ్వాలని బిచ్కుంద కాంగ్రెస్ నాయకులు, కార్యకర్త లు కోరారు. బుధవారం మండల కేంద్రంలో పాత్రికేయుల సమావేశంలో నాయ కులు మాట్లాడు తూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వెనుకబడిన జుక్కల్ నియోజకవర్గం పై ప్రత్యేక దృష్టి సారించి గెలుపొందిన ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు కు మంత్రి పదవి ఇచ్చి జుక్కల్ నియోజకవర్గం అభివృద్ధి కి తోడ్పడాలని వారు కోరారు. ఈ కార్యక్ర మంలో పార్టీ మండల అధ్యక్షులు దర్పల్ గంగాధర్, ఎక్స్ జెడ్పిటిసి కమల్ కిషోర్ బట్టడ్, సీనియర్ నాయ కులు రాజు షట్కార్, బంజారా నాయకులు నౌషా నాయక్, ఎంపిటిసి సురేష్, సొసైటీ డైరెక్టర్ పోతుల అశోక్, నాయకులు సాయిని బసవరాజ్, మోహన్,



జుక్కల్‌లో నినాదాలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు.. బిచ్కుందలో మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ
నిజామాబాద్
2
గురువారం | డిసెంబర్ 7, 2023 | www.navatelangana.com

ప్రభుత్వ ఆస్పత్రిలో టీవీల చోరీ



● వివరాలు వెల్లడించిన ఎస్‌హెచ్‌వో

నవతెలంగాణ-కంఠేశ్వర్

వారం రోజుల క్రితం ప్రభుత్వ ఆసుపత్రి నిజామాబాద్‌లో నుండి రెండు పెద్ద ఎల్సిడిలు ఎత్తుకెళ్లారని ఒకటవ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ విజయ్ బాబు బుధవారం తెలిపారు. అదే రోజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగిందన్నారు. దర్యాప్తులో భాగంగా పద్మా నగర్‌కు చెందిన బొదుల్వార్ బాలాజీని అరెస్టు చేసి లక్ష రూపాయలు సొత్తు గల రెండు పెద్ద ఎల్సిడిలను స్వాధీన చేసుకున్నామని తెలిపారు. నేరస్తుల్ని కోర్టులో హాజరు పరిచామని అన్నారు. దొంగతనాలు జరుగుతుంటే సెక్యూరిటీ సిబ్బంది ఏం చేస్తున్నారు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

గల్ఫ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-ఆర్మూర్

గల్ఫ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎన్నారై పాలసీని అమలు చేయాలని తెలంగాణ బీసి సంక్షేమ సంఘం ఎన్నారై అధ్యక్షులు బట్టు స్వామి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్న రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఆకాంక్షలను నెరవేర్చాలని, పరిపాలనలో ప్రత్యేకమైన ముద్ర వేసి తెలంగాణ ప్రజల హృదయాలలో స్థానం సంపాదించుకోవాలని ఆకాంక్షించారు. బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరేందర్ గౌడ్ ఆదేశానుసారం తాము పని చేస్తున్నట్టు తెలిపారు.

కార్మికుల ఆకాంక్షలను

కొత్త ప్రభుత్వం నెరవేర్చాలి

● ఐఎఫ్‌టీయూ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

కార్మికుల ఆకాంక్షలను కొత్త ప్రభుత్వం నెరవేర్చాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు) నాయకులు అన్నారు. జిల్లా కార్యవర్గ సమావేశం శ్రామిక భవన్, కోటగల్లిలో బుధవారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు, కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో కొత్తగా ఏర్పడబోతున్న రాష్ట్ర ప్రభుత్వ హామీలు, కార్మికుల కర్తవ్యాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వనమాల కృష్ణ, కే.సూర్యం మాట్లాడుతూ... తెలంగాణా ఉద్యమ ఆకాంక్షలను తుంగలో తొక్కడం, అంతులేని అహంకారం, అప్రజాస్వామిక, నిరంకుశ విధానాలు అనుసరించడం, ముఖ్యంగా కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలు అనుసరించడం వల్లనే ఓటర్లు టీఆర్ఎస్, కేసీఆర్‌కు పరాజయం, పరాభవం ఇచ్చారన్నారు. కేసీఆర్ ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్రంలో వివిధ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయకపోవడం, కనీస వేతనాలు కూడా అమలు చేయకపోవడం కేసీఆర్ సర్కార్ వైఫల్యమని అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చని కేసీఆర్ సర్కారుకు తెలంగాణ ప్రజలు, కార్మికులు తగిన గుణపాఠం చెప్పారన్నారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను, ముఖ్యంగా కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను కొత్తగా అధికారంలోకి వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. కేజీబీవీ, మోడల్ స్కూల్ హాస్టల్స్ నాన్ టీచింగ్ వర్కర్లు, మున్సిపల్ వర్కర్లు, గ్రామపంచాయతీ, ఆశ, అంగన్వాడి, మధ్యాహ్న భోజనం కార్మికులు తమ వేతనాల పెంపు ఇతర సమస్యలను పరిష్కరిస్తుందని కొత్త ప్రభుత్వంపై విశ్వాసం ఏర్పరుచుకున్నారన్నారు. వీరి ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందన్నారు. మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకిస్తూ తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఐఎఫ్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.నరేందర్, జిల్లా అధ్యక్షులు ఎం.ముత్తన్న, జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు డి.రాజేశ్వర్, ఎం.వెంకన్న జిల్లా సహాయ కార్యదర్శులు బీ.మల్లేష్, ఆర్. రమేష్, జిల్లా కోశాధికారి రవి జిల్లా నాయకులు పాల్గొన్నారు.

భిన్నత్వంలో ఏకత్వమే.. భారతీయం

● క్షత్రియస్కూల్‌లో మన రాష్ట్రాలు-మన పండుగల కార్యక్రమం

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని చేపూర్ క్షత్రియ స్కూల్ లో మన రాష్ట్రాలు - మన పండుగలు అనే కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బుధవారం క్షత్రియ విద్యాసంస్థల చైర్మన్ అల్జాపూర్ శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ జమ్ముకాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ఎన్నో విశిష్టతలు ఉన్నాయని, ఒక్కో రాష్ట్రంలో విభిన్న ఆచారాలు ఉన్నప్పటికి 'భారతీయత' అనే భావన మనందరిని కలిపి ఉంచుతుందని, మన సంస్కృతి 'భిన్నత్వంలో ఏకత్వానికి' మంచి ఉదాహరణ అని అన్నారు. భారతీయ సంస్కృతిని ప్రపంచ దేశాలు గౌరవిస్తున్నాయని తెలిపారు. మిమ్మల్ని చూస్తుంటే భారత మాత కళ్ళ ముందు కనిపిస్తుందని విద్యార్థులనుద్దే శించి అన్నారు. సెక్రెటరి అల్జాపూర్ దేవేందర్ మాట్లాడుతూ పాఠశాలలలో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం వల్ల విద్యార్థులకు చిన్న వయస్సులోనే తన మాతృదేశం గురించి అన్ని విషయాలు తెలుస్తాయని, మన సంస్కృతి ఆచార వ్యవహారాలు ప్రపంచానికి తెలుస్తాయని అన్నారు. ప్రిన్సిపాల్ లక్ష్మీనరసింహ స్వామి మాట్లాడుతూ సిబిఎస్ఈ విధానాలనను సరించి ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రతి విద్యార్థి భవిష్యత్తులో ఏ దేశానికి వెళ్లిన మన సంస్కృతిని మరిచి పోకుండా, భారతీయ విలువలను పెంపొదించాలని, ప్రపంచానికి విశ్వ గురువు మన దేశమని అన్నారు. కార్యక్రమంలో ఒక్కోవిద్యార్థి ఒక్కో రాష్ట్రం మొక్క చరిత్రను వివరించారు. ఆయా రాష్ట్రాల ఆచార వ్యవహారాలను ప్రతిబింబిస్తూ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, వేశాధారణ వీక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. తదనంతరం వైస్ ఛైర్మన్ అల్జాపూర్ లక్ష్మీ నారాయణ తరగతుల వారీగా కేటాయించిన రాష్ట్రాల సంస్కృతి, వేశాధారణ, ఆహారపు అలవాట్లను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు అల్జాపూర్ వీరేంద్ర, పరీక్షిత్, క్షత్రియ ప్రిన్సిపాల్ వేముల అనిల్ అధ్యాపక బృందం విద్యార్థిని-విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చైర్మన్ అల్జాపూర్ శ్రీనివాస్

రేవంత్ రెడ్డిని కలిసిన నాయకులు



నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని మంగళ్ పహాడ్ గ్రామకాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తెలంగాణా కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు రేవంత్ రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన అయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి కొడంగల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఎన్నికైన సందర్భంగా నాయకులు హర్షం వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి 64 మందిని ఎమ్మెల్యేలుగా గెలిపించుకున్న ఘనత ఆయనకే దక్కిందన్నారు. గురువారం సీఎం పదవి చేపట్టబోతున్న సందర్భంగా హార్దిక శుభ్హాంక్షలు తెలిపారు. రేవంత్ రెడ్డి నికలిసిన వారిలో కుంట సంతోష్, బండ నవీన్, రంజిత్ గౌడ్, తదితరులు ఉన్నారు.

ప్రజాతీర్పును గౌరవిస్తున్నా

● మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్త

నవతెలంగాణ-కంఠేశ్వర్

ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజా తీర్పును గౌరవిస్తున్నాను అని బీఆర్ఎస్ నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా అన్నారు. ఈ మేరకు బుధవారం నిజామాబాద్‌లో పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల నిర్వహించారు. ఈ సందర్భంగా బీగాల గణేష్ గుప్తా మాట్లాడుతూ.. తొమ్మిదిన్న సంవత్సరాలు నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ప్రజలు అవకాశం కల్పించారని అన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని ఎక్కువ సమయం అభివృద్ధి పనులకు కేటాయించానని, నూతన సమీకృత కలెక్టర్ కార్యాలయం, ఐటి హబ్, మినీ ట్యాంక్ బండ్, రైల్వే వంతెన, వైకుంఠధామాలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజి, డివైడర్లు, అందమైన లైట్లు నిర్మాణం చేశానన్నారు. కుల సంఘాలను గౌరవిస్తూ కుల మతాలకు అతీతంగా కోట్ల రూపాయల భవనాలు నిర్మాణం కోసం సిడిపి నిధులు మంజూరు చేశానని తెలిపారు. ప్రజలు కష్టాల్లో ఉన్నపుడు కరోన విపత్కర సమయంలో, భారీ వర్షాలు కురిసినపుడు వారికి అండగా ఉంటూ ఉచితంగా భోజనం వితరణ చేసానని అన్నారు.

కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, పింఛన్లు, సీఎం ఆర్ఎఫ్ చెక్కులు అందిస్తూ వారికి భరోసా ఇచ్చానని తెలిపారు. అధికార పార్టీ నాయకులు కూడా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అన్నారు.

2009లో ఎంపిగా పోటీ చేసి ఓడిపోయినా ప్రజలకు,కార్యకర్తలకు అందుబాటులో ఉన్నానని, సేవ చేయాలనే సంకల్పం ముందు ఎటువంటి పదవి అవసరం లేదని తెలిపారు. నిజామాబాద్ ప్రజలకు ఎటువంటి ఆపద వచ్చిన సోదరునిలా అండగా ఉంటానని అన్నారు. కార్యక్రమంలో మేయర్ దండు నీతు కిరణ్, రెడ్కో మాజీ చైర్మన్ ఎస్ఏ అలీం, నుడ మాజీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మీర్ మజాజ్ అలీ, నవీద్ ఇక్బల్, సుజిత్ సింగ్ ఠాకూర్, సత్య ప్రకాష్, సిర్ప రాజు, యెనుగందుల మురళి ,రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్

కొత్తగూడెం ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

కొత్తగూడెం సిపిఐ ఎమ్మెల్యేను జిల్లా నాయకులు బుధవారం రాష్ట్ర కార్యాలయం మగ్దుమ్ భవన్‌లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కామ్రేడ్ కూనంనేని సాంబశివరావుని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్, జిల్లా నాయకులు వై. ఓమయ్య కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సమస్యలపై, కార్మికుల సమస్యలపై నూతనంగా ఏర్పడ్డ ప్రభుత్వంతో ప్రజా, కార్మిక సమస్యలు పరిష్కారం చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఉద్యోగ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై అసెంబ్లీలో గళమెత్తి సమస్యలు పరిష్కరిస్తానని సాంబశివరావు జిల్లా నాయకత్వానికి తెలిపారు.



ఎంఎల్‌ఏ కూనంనేనిని సన్మానిస్తున్న నాయకులు

ఫోన్ అప్పగింత



నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని చౌట్ పల్లి గ్రామానికి చెందిన చిలువేరి రాజేశ్వర్ తన మొబైల్ ఫోన్ ఆగష్టు నెలలో పోగొట్టుకున్నాడు. ఈ విషయమై కమ్మర్ పల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. సీఈఐఆర్ పోర్టల్ సహాయంతో ఎస్ఐ ఎం.రాజశేఖర్ మొబైల్ ఫోను ట్రేస్ చేసి స్వాధీనం చేసుకున్నారు. దాన్ని బుధవారం బాధితుడు చిలువేరి రాజేశ్వర్‌కు ఎస్ఐ రాజశేఖర్ పోలీస్ స్టేషన్లో అందజేశారు. బాధితుడు ఎస్ఐకి కృతజ్ఞతలు తెలిపారు.

వీడీసీ ఆధ్వర్యంలో నిత్యాన్నదానం



నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం పలువురు అయ్యప్ప మాల ధారణ చేశారు. గురు స్వామి నంబి నరేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. విడిసి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు నిత్యాన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో గురు స్వాములు వడ్ల శ్రీనివాస్, సుధా సీడ్స్ నితిన్, మాచర్ల రమేష్ ,తిరుపతి, కన్నె సామి లక్కారం నలంద రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసిన ప్రజలకు ధన్యవాదాలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసిన ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు యాదగిరి తెలిపారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలని అన్నారు. పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిగా ప్రకటించినందుకు సోనియా గాంధీకి, మల్లికార్జున్ ఖర్గే కి, రాహుల్ గాంధీకి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నియమింపబడిన రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే కాలంలో అధికారంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజల శ్రేయస్సు, రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తుందని యాదగిరి తెలిపారు. తొమ్మిది సంవత్సరాల క్రితం సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రజల అభీష్టం మేరకు తెలంగాణ యువతకు ఉద్యోగాలు వస్తాయని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రన్ని ఇస్తే కెసిఆర్ అవినీతి చేస్తూ కుటుంబ పాలన చేశారని దానిని గమనించిన ప్రజలే వారికి బుద్ధి చెప్పారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చిన ప్రజలకు సేవ చేస్తూ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తామని ఆయన అన్నారు. నిజామాబాద్ జిల్లా నుండి ఎమ్మెల్యేలుగా విజయం సాధించిన సుదర్శన్ రెడ్డి, భూపతిరెడ్డి, మదన్ మోహన్ కి,లక్ష్మీ కాంత్ రావు కి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తరచంద్ నాయక్, రవి నాయక్,శ్రీను నాయక్, వేంకట్రం నాయక్,సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు యాదగిరి

మిగ్జామ్ తుఫాను ప్రభావం

● ఆందోళనలో రైతన్న

నవతెలంగాణ-ఏర్గట్ల

మిగ్జామ్ తుఫాను ప్రభావంతో ఏర్గట్ల మండల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తుఫాన్ ప్రభావంతో వర్షంతో ధాన్యం తడిసి మొలకలు వచ్చేలా ఉన్నాయని, రైతులందరు వరిధాన్యంపై పాలిథిన్ కవర్లతో కప్పి ఉంచారు. తుఫాన్ ప్రభావం ఇంకా ఒకరోజు ఉండడంతో తమధాన్యం ఏమవుతుందోనని ఆందోళన చెందుతున్నారు. ఇదిలా ఉంటే తుఫాను ప్రభావంతో చల్లని గాలులు వీస్తుండడంతో ప్రజలెవరు ఇండ్ల నుండి బయటకు రావడానికి ఆసక్తి చూపడం లేదు.



బేస్ బాల్ పోటీలకు మిట్టపల్లి విద్యార్థులు



విద్యార్థులను అభినందిస్తున్న మెచ్ఎం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఈనెల 8 నుండి 9 వరకు మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ లో జరగనున్న 67వ స్కూల్ గేమ్స్ బేస్ బాల్ పోటీలకు మిట్టపల్లి పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్టు ప్రధానోపాధ్యాయులు సుశీల్ కుమార్ బుధవారం తెలిపారు. అండర్-14 బాలుర విభాగంలో మెండే రాహుల్ 8వ తరగతి, బాలికల విభాగంలో గుండా స్నేహ 7 వ తరగతి ఎంపికయ్యారని అన్నారు. వారిని అభినందించి మాట్లాడుతూ.. రాష్ట్ర పోటీలో చక్కని ప్రతిభ కనబరిచి జిల్లా జట్టును ప్రథమ స్థానంలో నిలిపి జాతీయ పోటీలకు ఎంపిక కావాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాఘవేందర్ రావు, పోశెట్టి,బాల్ రాజ్, నిరంజన్, శ్రీధర్ చారి, సురేష్ బాబు, వ్యాయామ ఉపాధ్యాయులు మర్కంటి గంగా మోహన్ పాల్గొన్నారు.

బోధన్ పట్టణ సీఐ బదిలీ



నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణ సీఐ ప్రేమ్‌కుమార్‌ను ఉన్నతాధికారులు వీఆర్‌కు అటాచ్ చేస్తూ బదిలీ చేశారు. బోధన్ పట్టణ సీఐగా పని చేసిన ప్రేమ్ కుమార్ శాంతి భద్రతల పరిరక్షణకు తన వంతుగా సమర్థవంతంగా విధులు నిర్వహించి సమర్థవంతమైన అధికారిగా పేరు సాధించారు. ఫ్రెండ్లి పోలీసులో భాగంగా రాగద్వేశాలకు అతీతంగా పట్టణ వాసులతో ఆయన స్నేహపూర్వకంగా మెలిగి పండగల సందర్భంగ ఎలాంటి సంఘటనలు జరగకుండా విధులు నిర్వహించారు.

ఎళ్లవేళలా ప్రజల వెన్నంటే ఉంటాం

● ఎంపీపీ బాదవత్ రమేష్ నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు చిలువేరి దాస్



మాట్లాడుతున్న ఎంపీపీ, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

గెలిచినా.. ఓడినా.. ఎళ్లవేళలా ప్రజల వెన్నంటే ఉంటామని, నిజామాబాద్ రూరల్‌లో రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పుడు బాజిరెడ్డి గోవర్ధన్‌కు భారీ మెజార్టీతో నియోజకవర్గ ప్రజలు ఆదరించి గెలిపించారని మూడో సారి ఆశించిన స్థాయిలో ఓట్లు రాలేదని, ప్రజా తీర్పే శిరోధార్యమని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు చిలువేరి దాస్ అన్నారు. బుధవారం ఇందల్ వాయి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓడిన బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు బాద పడవద్దని, గడిచిన 10 ఏళ్ళుగా రూరల్ నియోజకవర్గంలో చాలా సంక్షేమ పథకాలు, అబివృద్ధి చేయడం జరిగిందని, దీంతో రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలు హృదయాల్లో బాజిరెడ్డి గోవర్ధన్ చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు. నూతనంగా రాష్ట్రంలో ఏర్పడే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని స్వాగతిస్తూ గ్రామాల్లో మంచి పనులు చేయాలని కోరుతున్నామని పేర్కొన్నారు. సమావేశంలో మండల రైతుబంధు మండల అధ్యక్షులు మోహన్ నాయక్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు లోలం సత్యానారాయణ,ఉపసర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు రఘునథన్ రాము, బిఆర్ఎస్ రూరల్ ఎస్సీ మోర్చ కన్వీనర్ పాశం కుమార్, ఎంపీటీసీలు చింతల దాస్, మారంపల్లి సుధాకర్, బాబు రావు, గణేష్, సినియర్ నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు సాగరిక



నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని ఉప్లూర్ గ్రామానికి చెందిన జెల్ల సాగరిక రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజన్న బుధవారం తెలిపారు. ఉన్నత పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న క్రీడాకారిని జెల్ల సాగరిక రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపిక కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. వచ్చే 8,9,10 తేదీల్లో మంచిర్యాలలో జరిగే హాండ్ బాల్ ట్రోఫీలో సాగరిక పాల్గొనబోతున్నారని పీఈటీ మాధరి తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రాజన్న, ఉపాధ్యాయులు, పీఈటీ మాధురి, తదితరులు రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన సాగరికను అభినందించారు. క్రీడల్లో ఉన్నతంగా రాణించడం ద్వారా సాగరిక క్రీడాకారిణిగా మరింత పైకి ఎదగాలని, జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

రాజ్యాంగ హక్కులు అమలుచేయాలి

● ఢిల్లీలో ధర్నాలో కేవీపీఎస్ నాయకులు

నవతెలంగాణ-సిరికొండ

కుల వివక్ష వ్యతిరేక సంఘం నిజామాబాద్ జిల్లా నాయకులు ఢిల్లీలో జరిగిన బుధవారం ధర్నాల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా

జిల్లా అధ్యక్షులు మల్యాల సుమన్ మాట్లాడుతూ దేశంలో బిజెపి కేంద్ర ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చిన తరువాత ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల పైన హత్యలు, అత్యాచారాలు ఎక్కువయ్యాయని అన్నారు. . ఎస్సీల సబ్ ప్లాన్ చట్టాలు అమలు చేయడం లేదని తెలిపారు. వ్యవసాయ, దళిత, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టినట్టు చెప్పారు. సబ్ ప్లాన్ నిధులను జనాభా దామష ప్రకారంగా అమలు చేయాలని ,దళితులపై అత్యాచారాలు అరికట్టాలని రాజ్యాంగ హక్కులు అమలు చేయాలని, ఢిల్లీ లో జంతర్ మంతర్ వద్ద ధర్నా చేశామన్నారు.



ధర్నాలో పాల్గొన్న జిల్లా నాయకులు

సుదర్శన్‌రెడ్డి గెలుపుతో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-ఎడపల్లి

కాంగ్రెస్‌పార్టీనుంచి బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి గెలుపొందడంతో పోచారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నీరడి రవికుమార్ పోచమ్మఆలయం వద్ద బుధవారం తన మొక్కులు చెల్లించుకున్నాడు.ఎన్నికల్లో సుదర్శన్ రెడ్డి గెలుపొందితే పోచమ్మ ఆలయంలో 101కొబ్బరికాయలు కొడతానని రవి కుమార్ మొక్కుకున్నారు. ఈ క్రమంలో ఆయన గెలుపొందడంతో పార్టీ మండల అధ్యక్షుడు పులి శ్రీనివాస్ , బిల్లా రామ్మోహన్, గ్రామస్తులతో కలిసి రవికుమార్ పోచమ్మ ఆలయం వద్ద 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కుని చెల్లించుకొన్నారు. కార్యక్రమంలో విజయ్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నీరడి రవికుమార్, మాజీ ఎంపీటీసీ సాయన్న, సుంకరి సుదర్శన్, జక్కుసాయన్న, గోవింద్ రెడ్డి, కట్ట లక్ష్మయ్య, కట్ట సాయిలు, కోలవిజయ చందర్,వై కుమార్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సన్మానించిన ఐకేపీ ఉద్యోగులు



నవతెలంగాణ-గాంధారి

కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డిని ఐకేపీ జిల్లా ఉద్యోగులు బుధవారం కలిసి శాలువ కప్పి సన్మానించారు. ఐకెపి వివోఏ ఉద్యోగుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పఠాన్ గౌస్ ఖాన్ ఆధ్వర్యంలో ఐకేపీ జిల్లా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కామారెడ్డిలో కలిశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శివరాం నాయక్, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు సరిత, కామారెడ్డి మండల అధ్యక్షుడు శివకుమార్, మాచారెడ్డి మండల అధ్యక్షుడు అంకం కిషోర్ కుమార్, దోమకొండ మండల నాయకులు రాజశేఖర్, సువర్ణ, భిక్కనూర్, దోమకొండ, రామారెడ్డి రాజంపేట, సదాశివ నగర్ మండలాల నుంచి రాజలింగం మమత సప్న లావణ్య లక్ష్మి సౌజన్య హారిక మధులత తదితరులు పాల్గొన్నారు.

వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

నవతెలంగాణ-పిట్లం

యూ డైస్ డేటా క్యాప్చర్ ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని మండల విద్యాశాఖ అధికారి దేవి సింగ్ అన్నారు. మంగళవారం మండల విద్యా వనరుల కేంద్రంలో ప్రభుత్వ, ప్రైవేటు, కళాశాలల ప్రిన్సిపాల్, ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూ డైస్‌లో పాఠశాల భౌతిక వసతులు, కావలసిన సౌకర్యాలకు సంబంధించిన డేటా క్యాప్చర్ ఫార్మాట్ నింపి తిరిగి దాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేసి, ప్రింట్ కాపీని ఈనెల 12 లోపు విద్యా వనరుల కేంద్రంలో సబ్మిట్ చేయాలని ఆయన సూచించారు. ముఖ గుర్తింపు యాప్ ద్వారా ప్రతిరోజు పిల్లల హాజరు నమోదయ్యేలా చూడాలని అన్నారు. ప్రతి పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ ఉన్నతి కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించేలా చూడాలని మండల నోడల్ అధికారి రామ్మోహనరావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గణేష్ రావు, హరి సింగ్, విట్టల్, శ్రీనివాస్, ఉపాధ్యాయులు, ఆయా ప్రాంతా క్లస్టర్ రిసోర్స్ పర్సన్ లు గోపాల్, పాషా, విట్టవ్వ, ఎం ఆర్ సి సిబ్బంది అశోక్, అంబయ్య తదితరులు పాల్గొన్నారు.

సమసమాజ స్వాప్నికుడు..



గాంధారిలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు



దోమకొండలో...



జుక్కల్‌లో...

- **డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు వర్ధంతి నివాళి అర్పించిన అధికారులు, నాయకులు**

నవతెలంగాణ-విలేకరులబృందం

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సమసమాజ స్వాప్నికుడు భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బిఆర్ అంబేద్కర్ అని పలువురు కొనియాడారు. ఆయన వర్ధంతి పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అందరికీ ఆమోదయోగ్యమైన రాజ్యాంగం తీసుకొచ్చేందుకు ఆయన చేసిన కృషిని ఈ సందర్భంగా కొనియాడారు.

కామారెడ్డి: కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో బుధవారం ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి కలెక్టర్ జితేష్ వి పాటిల్, అధికారులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు అంటరానితనం రూపుమాపడానికి అంబేద్కర్ కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారిని రజిత, టీఎన్జీవోఎస్ ప్రతినిధులు సాయిలు, సంతోష్ కుమార్ అధికారులు పాల్గొన్నారు.

గాంధారి: గాంధారి మండలంలోని వివిధ గ్రామాల్లో మండల కేంద్రంలో అంబేద్కర్ వర్ధంతి నివాళి అర్పించారు. మహానీయునికి విగ్రహానికి చిత్రపటానికి పువ్వులమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి లైన్ రమేష్, సంగని బాలయ్య, బొమ్మని బాలయ్య, హైమద్ వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాల్కొండ: మండలం కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



బాల్కొండలో...

67వ వర్ధంతిని పురస్కరించుకొని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ అరుగుల చిన్నయ్య బిఆర్ అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. విద్య అనేది నేటి సమాజంలో చాలా కీలకమైనది, విద్య ద్వారానే సమాజము దేశము ప్రపంచము బాగుపడుతుందని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పిన దిశా నిర్దేశాలు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతర బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

కామారెడ్డి: బీఎల్‌పీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళి అర్పించారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కేంద్రం వద్ద డాక్టర్,బి,ఆర్, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించరు. ఈ సందర్భంగా బి ఎల్ పి పార్టీ కామారెడ్డి జిల్లా నాయకుడు వడ్ల సాయి కృష్ణ మాట్లాడుతూ పరిశ్రమల జాతీయకరణ, భూముల జాతీయకరణ ద్వారానే పేదవాడికి న్యాయం జరుగుతుందన్నారు. బాబాసాహెబ్ డా, అంబేద్కర్ చేసినటువంటి త్యాగం ఫలితంగా నేడు ప్రతి ఒక్క భారతీయుడు స్వేచ్ఛగా ఓటు హక్కుని వినియోగించుకో గలుగుతున్నాడన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల కోసం ప్రత్యేక చట్టాలను తీసుకువచ్చి వారి అభ్యున్నతి కోసం పాటుపడ్డట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎల్‌పి కామారెడ్డి జిల్లా నాయకులు, గంగా మణి, మల, స్వప్న, సైనాజ్, గురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

మద్నూర్: మద్నూర్ మండలంలోని సుల్తాన్ పేట్ గ్రామంలో బుధవారం అంబేద్కర్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అని అన్నారు. భారతదేశ పునర్నిర్మాణ దృష్టిలో భారత రాజ్యాంగాన్ని రూపొందించారు. ఆయన అందరికీ హక్కులను పంచి



మద్నూర్‌లో...

హక్కుల నేత అని లౌకిక భావన, ప్రజాస్వామ్య వ్యవస్థలోని స్వేచ్ఛ, సమానత్వ, సౌభ్రాతృత్వాలను భారత ప్రజలకు లభించడానికి తీవ్రంగా కృషి చేశారని కొనియాడారు. హక్కులను జ్ఞాపకిస్తూ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా సుల్తాన్ పేట్ గ్రామ సెక్రెటరీ మురళి, మోయిన్ పటేల్, బాబు పటేల్, మోరే అశోక్ కుమార్, సరే లక్ష్మణ్, శంకర్ గ్రామ ప్రజలు, అంబేద్కర్ యువజన సంఘం యువకులు సరే బస్వంత్, రాజు, బాలరాజ్ ఘన నివాళులు అర్పించారు.

కామారెడ్డి: ఓటు అనే వజ్రాయుధాన్ని మన చేతికందించిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని బీబీపేట్ వైస్ ఎంపీపీ రవీందర్ రెడ్డి అన్నారు. బిబిపేట్ మండలం జనగామ గ్రామంలో బుధవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల, మత అసమానతలు తొలగించి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, పేదల కోసం రిజర్వేషన్‌లు కల్పించి ఓటు అనే వజ్రయుదాన్ని మన చేతికందించి, ప్రపంచ దేశాలు గర్వించేలా మన దేశ రాజ్యాంగాన్ని లిఖించిన మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు. కార్యక్రమంలో బిబిపేట్ మండల ప్రచార కార్యదర్శి ఆకుల రాములు, మైనార్టీ సెల్ అధ్యక్షులు గౌస్ పసా, ఎస్ సి సెల్ అధ్యక్షులు బెళ్లే స్వామి, కుమ్మరి సిద్ధరాములు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి: భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని ఆశయాలను కొనసాగించాలని ఆ మహనీయుని బాటలో అందరూ నడవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. మండల



ఎల్లారెడ్డిలో...

కేంద్రంలో నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జుక్కల్: జుక్కల్ మండలంలో భారత రాజ్యంగ నిర్మాత డా" బీఆర్ అంబేద్కర్‌కు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సురేశ్‌గొండ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యంగ నిర్మాత డా" బీఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైన ఉందని అన్నారు. అంబేద్కర్ చదువుకునేటప్పుడు ఎన్నో ఒడి దిడుకులు అనుభవించి పట్టుదలతో చదివారని డిగ్రీ పట్టాలను సాధించారని తెలిపారు. ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందిన మహోన్నత వ్యక్తి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అడేప్పా, ఎస్ఎఫ్ఐ మండల కమిటీ అధ్యక్షుడు షేక్ ఫిర్దోస్, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లింగంపేట్: లింగంపేట్ మండల కేంద్రంలో బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. డాక్టర్ అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. ఆయన వర్ధంతి పురస్కరించుకొని మండలంలోని ఆయా గ్రామాలలో స్మరించుకున్నారు. లింగంపేట మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో బి ఆర్ ఎస్, బిజెపి పార్టీల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేశారు. ఈ కార్యక్రమంలో లింగంపేట్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైనార్టీ రఫీయొద్దీన్, సొసైటీ మాజీ వైస్ చైర్మన్ నారాగౌడ్, మాజీ మండల



లింగంపేట్‌లో...

అధ్యక్షులు వంజరి ఎల్లమయ్య, ఉప సర్పంచ్ రవి, జొన్నల రాజు, దురిశెట్టి అశోక్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పిట్లం: అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బాన్సువాడ చౌరస్తాలో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ భారత రాజ్యాంగమును నిర్మించడానికి ఎంతో కృషి చేశారని కొనియాడుతూ ఆయన సేవలు ఎనలేని వని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడ్ల రాజు, శ్రీనివాస్ రెడ్డి, చారి, శివ, మైనార్టీ సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

దోమకొండ: దోమకొండ మండల కేంద్రంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అనంత రెడ్డి, జడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి బుధవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ తీర్మాల్ గౌడ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం దేశ ప్రజలకు ఆదర్శప్రాయమని కొనియాడారు. ఆయన బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి గా నిలిచారని, ప్రజలందరి గుండెల్లో శాశ్వతంగా ఉండిపోయిన గొప్ప వ్యక్తి గా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన స్వామి, ఎంపీటీసీ శంకర్,మండల మైనారిటీ అధ్యక్షులు మహ్మద్, నాయకులు మధు, గోపాల్ రెడ్డి,ప్రజా ప్రతినిధులు నాయకులు. ప్రజలు పాల్గొన్నారు.

రామారెడ్డి: దేశ రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను బుధవారం మండలంలోని ఆయా గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్నారం, రామారెడ్డితో పాటు ఆయా గ్రామాల్లో అంబేద్కర్ చిత్రపటానికి, విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.. దేశంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం దూర దృష్టితో రాజ్యాంగాన్ని రచించిన బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రపంచ మేధావని కొనియాడారు. కార్యక్రమంలో అన్నారం ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కూడలి బాల్రాజ్, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



కామారెడ్డిలో...



రామారెడ్డిలో...



పిట్లంలో...

బిచ్కుందలో ఫీవర్ కేసుల సర్వే



నవతెలంగాణ-బిచ్కుంద

డెంగ్యూ, మలేరియా, ఫైలేరియా, టైఫాయిడ్ తదితర సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు జాగ్రత్తలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నివారణ చర్యలు చేపట్టింది. జిల్లా వైద్యాధికారి లక్ష్మణ్ సింగ్ ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్య సిబ్బంది బుధవారం బిచ్కుంద మండల కేంద్రంలో ఇంటింటికి తిరుగుతూ సీజనల్ వ్యాధుల బారిన పడిన జ్వరపీడుతుల వివరాలు సేకరిస్తూ సర్వే నిర్వహించారు. ప్రజలు అంటువ్యాధులు వ్యాప్తి చెందక ముందే ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు నివారణ చర్యలు, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ సూచనలు చేసినట్టు తెలిపారు. జ్వరపీడుతులను ముందుగానే గుర్తించి వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్సలు అందిస్తున్నట్టు తెలిపారు. మండలంలోని గ్రామాల్లో దశలవారిగా వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ ఫీవర్ సర్వే నిర్వహిస్తారని మండల కేంద్రంలో గల ప్రభుత్వ మైనార్టీ గురుకుల పాఠశాలలో పుల్కల్ వైద్యులు ఉమాకాంత్, ఆర్ బీ ఎస్ కే వైద్యురాలు సుప్రియ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు సిహెచ్ఓ మారుతి తెలిపారు. ఆయన వెంట ఆరోగ్య సిబ్బంది మోహన్ గౌడ్, దుర్గమని, గంగామణి, బాలమణి, ఫ్లారేన్స్, మన్నెమ్మ, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

ఎన్ఎస్ఎస్ జాతీయ క్యాంప్‌నకు డిగ్రీ కాలేజీ విద్యార్థి



ప్రశంసాపత్రం అందజేస్తున్న ప్రిన్సిపాల్

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి నేషనల్ లెవెల్ ఎన్ఎస్ఎస్ క్యాంపునకు సెలెక్ట్ అయినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కె ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బికామ్ తృతీయ సంవత్సరం చదువుతున్న ఎమ్‌డి సమీర్ అహ్మద్ జాతీయ స్థాయిలో హిమాచల్ ప్రదేశ్‌లోని కులుమనాలీలో, ధర్మశాలలో జరిగే జాతీయ సేవ సమితి కి ఎంపిక అయినట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఇందుకు కృషి చేసిన ఎన్ ఎస్ ఎస్ యూనిట్ 1 బాయ్స్ ప్రోగ్రాం ఆఫీసర్ బి కృష్ణ ప్రసాద్‌ను, విద్యార్థిని ప్రిన్సిపాల్‌తో పాటు కాలేజీ అధ్యాపకబృందం అభినందించింది. ఎంపికయిన విద్యార్థి జనవరి 3 నుంచి 12వ తేదీవరకు క్యాంప్‌లో పాల్గొననున్నట్టు ప్రోగ్రాం ఆఫీసర్ బి కృష్ణ ప్రసాద్ సార్ తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె ప్రవీణ్ కుమార్, అధ్యాపక బృందం ఎన్ ఎస్ ఎస్ 2 ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్. గోదావరి, హిస్టరీ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ అంకం జయ ప్రకాష్, కామర్స్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ నూనె నాగనీక, కెమిస్ట్రీ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ బుద్దె అరుణ్ కుమార్, ప్రభాకర్ రావు, గంగారెడ్డి, సిద్దు రాజు, కళాశాల సూపరింటెండెంట్ వసంత లక్ష్మి, బృందం పాల్గొన్నారు.

మృతదేహం ఆచూకీ లభ్యం



మృతి చెందిన శంకర్

నవతెలంగాణ-పిట్లం

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం ఆచూకీ లభ్యమైనట్లు ఏఎస్ఐ లింబాద్రి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏ ఎస్ ఐ లింబాద్రి మాట్లాడుతూ మండలంలో కలకలం రేపిన గుర్తు తెలియని వ్యక్తిది మహారాష్ట్ర నాందేడ్ జిల్లాలోని హత్ని గ్రామానికి చెందిన దేవిదాస్ శంకర్‌గా గుర్తించినట్టు తెలిపారు. ఇతను తాగుడుకు బానిసై అక్కడ పని లేక డిసెంబర్ 1న కంగ్టిలోని శ్రీ సమర్థ కంటెక్స్ మిల్లులో పని వచ్చి 4న ఉదయం మద్యం తాగి ఇక్కడ పనిచేయలేక ఇంటికి వెళదామని తిరిగి తాగిన మత్తులో వెళ్తుండగా మార్గమధ్యలోని గోడమేగావ్ గ్రామంలోని పట్లోళ్ల సాయినాథ్ రెడ్డి పొలములో ప్రమాదవశాత్తు బోర్ కరెంటు వైర్లకు షాక్ తగిలి మరణించాడని పేర్కొన్నారు. కాగా మృతుని అన్న రమాకాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

ప్రశాంతంగా ముగిసిన

శ్రీ కాలభైరవ స్వామి ఉత్సవాలు



నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని శ్రీ కాలభైరవ స్వామి ఉత్సవాలు బుధవారం చివరి రోజు ఘనంగా ముగిసాయి. ఓం ఓం భైరవ, ఓం కాలభైరవ నామస్మరణతో ఆలయం ఆలయంలో భక్తులతో మార్మోగింది. ఉదయం ఉదయం స్వామి వారి రథోత్సవం ఈసన్నపల్లి, రామారెడ్డి ప్రధాన వీధుల గుండా ఊరేగింపును నిర్వహించారు. రథోత్సవంలో ప్రజాప్రతినిధు, యువకులు, భక్తులు ఉత్సాహంతో పాల్గొన్నారు. దక్షయజ్ఞము అగ్నిగుండాలను ఘనంగా నిర్వహించారు. పోలీసులు శాంతిభద్రతల దృశ్య కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేశారు. ఆలయ కమిటీ భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లను చేసింది. కార్యక్రమంలో ఆలయ ఈవో ప్రభు, జెడ్పిటిసి నా రెడ్డి మోహన్ రెడ్డి, సర్పంచులు కందూరి బాలమణి లింబాద్రి, దండ బోయిన సంజీవ్, వైస్ ఎంపీపీ రవీందర్రావు, ఎంపీటీసీలు రజిత రాజేందర్ గౌడ్, నూనె భాగ్యలక్ష్మి శామ్, ప్రవీణ్ గౌడ్, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, ఆలయ పూజారులు తదితరులు పాల్గొన్నారు.

హెూటల్ దగ్ధం.. 50 వేల ఆస్తి నష్టం

- **పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బాధితురాలు**

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండలంలోని కన్నాపూర్ బస్టాప్ వద్ద ఉన్న పాకను గుర్తుతెలియని వ్యక్తులు దహనం చేశారని బాధితురాలు బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. వివరాలిలా ఉన్నాయి.. లింగంపేట్ మండలంలోని కన్నాపూర్ గ్రామానికి చెందిన వీరబోయిన లక్ష్మి కన్నాపూర్ గ్రామ సమీపంలో లింగంపేట్ పోల్కంపేట్ ప్రధాన రహదారి పక్కన కన్నాపూర్ బస్సు స్టేజ్ వద్ద హెూటల్ పాకను ఏర్పాటు చేసుకొని హెూటల్ నిర్వహిస్తున్నారు. ఖరీఫ్ సీజన్లో ధాన్యం కొనుగోలు కేంద్రం దగ్గర ఉండడంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు హెూటల్ నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నారు. మంగళవారం రాత్రి హెూటల్ మూసివేసి కన్నాపూర్ గ్రామానికి వెళ్లగా తెల్లారి అక్కడికి వెళ్లేసరికి హెూటల్ వేసిన పాక పూర్తిగా దగ్ధమైనట్టు వాపోయారు. అందులో కుర్చీలు హెూటల్ సామాగ్రి తినుబండారాలు సిగరెట్లు చక్కెర తదితర వస్తువులు పూర్తిగా దగ్ధమైనట్టు తెలిపారు. హెూటల్ దగ్ధమైన విషయం గ్రామస్తులకు తండావాసులకు సమాచారం అందించారు. బాధితురాలు బుధవారం లింగంపేట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు కావాలనే కొందరు హెూటల్ దగ్ధం చేశారని గత 15 రోజుల క్రితం ధాన్యం కొనుగోలు కేంద్రం సమీపంలో తన వ్యవసాయ పొలంలో పది బస్తాల ధాన్యం సంచులను దగ్ధం చేశారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు విచారణ జరిపి న్యాయం చేయాలని దగ్ధం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆమె పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.



వలస కార్మికుల పిల్లల కోసం ఆవాస పాఠశాల

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని ఉప్పల్వాయి గ్రామ పరిసరాల్లో ఇటుక బట్టీలకు వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన కార్మికుల పిల్లలను బుధవారం సీఆర్పి మహమ్మద్ సర్వే నిర్వహించారు. పిల్లల వివరాలను సర్వే చేసి జిల్లా అధికారులకు పంపామని, ఉన్నతాధికారుల ఆదేశాలు వచ్చిన వెంటనే ఆవాస పాఠశాలను, మండల విద్యాధికారుల సూచన మేరకు ఏర్పాటు చేస్తామని తెలిపారు.



అదుపు తప్పి చెరువులో పడి ఒకరి మృతి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ద్విచక్ర వాహనంపై మండలంలోని సుద్దపల్లి గ్రామానికి వచ్చి వెళ్తుండగా మార్గమధ్యంలోని దేవ్‌నగర్ గ్రామ సమీపంలోని రహదారిపై ఉన్న చెరువులో అదుపుతప్పి పడి ఒకరు మృతి చెందినట్లు ఎస్సై మహేష్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం రాత్రి నిజామాబాద్ నగరానికి చెందిన వేనోళ్ల నవీన్ కుమార్ (46) పని నిమిత్తం డిచ్‌పల్లి మండలంలోని సుద్దపల్లి గ్రామానికి వచ్చి పని చేస్కొని తిరిగి నిజామాబాద్ వెళ్తున్నాడు. మార్గమధ్యలోని దేవ్‌నగర్ వద్దగల రోడ్డు పక్కన గల చెరువులో ప్రమాదవశాత్తు బైక్ అదుపు తప్పి చెరువులో పడి మృతి చెందినట్లు తెలిపారు. మృతుని భార్య వేనోళ్ల దీప ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రంలోని మార్చురీకి తరలించినట్లు ఎస్సై తెలిపారు.



అంబేద్కర్ స్ఫూర్తితో సామాజిక న్యాయం సాధించాలి



రెంజల్: నివాళ్లు అర్పిస్తున్న నాయకులు



బోధన్ : మందర్నాలో..

- ఆశయాల కోసం నిరంతరం ఉద్యమించాలి
- రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళ్లు

నవతెలంగాణ-కంఠేశ్వర్

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 167వ వర్ధంతి సందర్భగా బుధవారం అంబేద్కర్ విగ్రహానికి ఎస్ఎఫ్ఐ నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోడ అనిల్ మాట్లాడుతూ.. భారతదేశ ఉన్నతి కోసం, బడుగు బలహీన వర్గాల కోసం తన కుటుంబాన్ని త్యాగం చేసిన గొప్ప త్యాగధనుడు అంబేద్కర్ అని అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తన చిన్నతనం నుండి కష్టాలు పడుతూ ఉన్నత స్థాయికి ఎదిగారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు వార్డ్‌మెంబర్ నుంచి ప్రధానమంత్రి దాకా అటెండర్ నుంచి రాష్ట్రపతి దాకా అవుతున్నారంటే డాక్టర్ బాబాసాహెబ్ రాసిన రాజ్యాంగం మూలంగానేనని అన్నారు. కార్యక్రమంలో, ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి మహేష్, జిల్లా ఉపాధ్యక్షురాలు దీపిక, నాయకులు సందీప్ , సునిల్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు పునరంకితం కావాలని బీఆర్ఎస్ నాయకులు మల్యాల గోవర్ధన్ అన్నారు. పూలాంగ్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సామాజిక తెలంగాణ నిర్మాణ సాధనలో అత్యంత ఎత్తైన అంబేద్కర్ విగ్రహాన్ని నెలకొల్పి దేశ ప్రజల చూపుని తెలంగాణ వైపు మరల్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలు ఆర్థిక అభివృద్ధి సాధిస్తేనే అంతరాలు తొలగుతాయని అంబేద్కర్ ఆలోచన రూపాన్ని ఆచరణాత్మకంగా మార్చిన ఘనత కెసిఆర్‌ది అన్నారు. కార్యక్రమం రాము, ఇమామ్, రాజు,గంగాధర్, అబ్దుల్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశల కోసం నిరంతరం ఉద్యమించాలి అని బిఎల్ఎఫ్ చైర్మన్ నల్ల సూర్య ప్రకాష్ తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడబోయే కాంగ్రెస్ ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. నిజామాబాద్ కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 67వ వర్ధంతి సభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడబోయే కాంగ్రెస్ తన ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానం ప్రకారం ఆరు గ్యారంటీల కంటే అత్యంత కీలకమైన వాగ్దానం బిసి కులాల జనగణన చేయడమేనని తెలిపారు. 1931 లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బ్రిటిష్ ప్రభుత్వానికి బిసి కులాల జనగణన జరపాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందజేసిన విషయాన్ని గుర్తు చేశారు.ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ మాజీ పార్టీ అధ్యక్షులు రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల్లో బిసి కులాల జనగణన జరుపుతామని చేసిన వాగ్దానాన్ని గుర్తుచేశారు. రాష్ట్రవ్యాప్తంగా బిఎల్ఎఫ్ అభ్యర్థులు 36 స్థానాల్లో పోటీ చేయడం ద్వారా తమ రాజకీయ విధానాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయగలిగామని తెలిపారు. తాత్కాలికంగా ఆధిపత్య కులాల యాజమాన్యంలోని రాజకీయ పార్టీలు బీఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్‌లు విపరీతంగా డబ్బులు పంచడంవల్ల బహుజన వామపక్ష పార్టీల అభ్యర్థులు ఓట్లు, సీట్ల సాధిచలేకపోయాయని అన్నారు. బీఎల్ఎఫ్ అభ్యర్థులకు ఓట్లు వేసిన ప్రజలకు ఎన్నికల పని చేసిన నాయకులు కార్యకర్తలు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ పార్టీ-బిఎల్ పి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్, బీఎల్పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.సిద్దిరాములు, బీఎల్పి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సబ్బని లత, బీఎల్ఎఫ్ రాష్ట్ర నాయకులు మారోజు సునీల్ కుమార్, పాండు రంగ చారి, జిల్లా కన్వీనర్ కె.మధు, నాయకులు అబ్బగోని అశోక్ గౌడ్, దండు జ్యోతి, గీతాంజలి తదితరులు పాల్గొన్నారు.

బోధన్: సాలూర, బోధన్ మండలాల్లో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. సాలూర, మందర్న, ఖాజాపూర్, హున్స తదితర గ్రామాల్లో దళిత సంఘాల నాయకులు, మహిళలు అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. బోధన్ పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ వాదులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రాహుల లక్ష్మణ్, రాజేందర్, హెచ్ఎం సురేఖ, అలోక్, భీంరావు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ: బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో సామాజిక న్యాయం సాధించాలని సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య అన్నారు. పాఠశాలలో ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించనైనది. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ అడుగడుగున అవమానం, అవహేళన ఎదురయినా, నమ్ముకున్న లక్ష్యం కోసం విద్యనే ఆయుధంగా మలచుకొని ప్రపంచ మేదావిగా వెలుగొందిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. ఆయన ఆశయాల సాధనను మనందరం కృషి చేయాలన్నారు. అస్పృశ్యత, అంటరానితనం, సామాజిక అసమానతలు వివక్షలేని సమాజ నిర్మాణం కోసం అంబేద్కర్ ప్రయత్నాన్ని స్ఫూర్తిగా తీసుకొని అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సుకు పాటుపడాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

సిరికొండ: మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా భారత జాగృతి రూరల్ కన్వీనర్ మల్లెల సాయి చరణ్ మాట్లాడుతూ.. అంబేద్కర్ అడుగు జాడల్లో యువత నడవాలని, యువత అన్ని రంగాలలో ముందుకు దూసుకుపోవాలని అన్నారు. కార్యక్రమంలో రూరల్ విద్యార్థి విభాగం కో కన్వీనర్ రాహుల్ మండల్ కో కన్వీనర్ దాస్ నరేష్, నరేందర్, సిరికొండ గ్రామ కన్వీనర్ ప్రేమ్, కో కన్వీనర్ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్: పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో బిసి రాష్ట్ర మహిళా కార్యదర్శి అరుణ జ్యోతి, ఎస్సీ ఎస్టీ, బీసీ మైనారిటీ ,అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షురాలు గుగులోత్ సుగుణ, జిల్లా అంబేద్కర్ దళిత సంఘ నాయకులు ఇందురపు రాజు, శారద తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: దళిత సంఘాల అధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు ఎడ్ల ఆనంద్ మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3లో పొందపరిచిన చిన్న రాష్ట్రాల ఏర్పాటు ను వివరించారు. అనేక పోరాటాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. అంబేద్కర్ కలలు సహకారం కావాలంటే రాజ్యాధికారంలో బడుగు, బలహీన వర్గాలు బహుజనులు, ఎస్సీ ,ఎస్టీ, మైనారిటీ, బిసి వర్గాలు తమ హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంజయ్య, మాజీ కో ఆప్షన్ సభ్యులు మెట్టు శ్యాంసన్ , నీ రడి దేవరాజ్, సాయన్న, దేవకరణ, వెంకటేష్, విజయకాంత్, వినోద్, బండి లక్ష్మి, విశాల్, హమీర్ అలీ, ఇర్ఫాన్ అలీ, డాక్టర్ లింబాద్రి, బజేందర్,సాయి రెడ్డి. అంబేద్కర్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రెంజల్: మండల కేంద్రంలోని రెంజల్, సాటాపూర్, నీలా, పేపర్ మిల్, అంబేద్కర్ నగర్, వీరన్న గుట్ట, బోర్గాం, తాడు బిలోలి, బాగేపల్లి , కూనేపల్లి, కళ్యాపూర్, దూపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రెంజల్ సర్పంచ్ ఎంఎస్ రమేష్ కుమార్, సాతాపూర్ సర్పంచ్ వికార్ పాషా, నీల సర్పంచ్ లలిత రాఘవేందర్, పేపర్ మిల్ సర్పంచ్ అలియా పార్క్ పటేల్, అంబేద్కర్ నగర్ సర్పంచ్ మధుర భాయ్, వీరన్న గుట్ట సర్పంచ్ బైండ్ల రాజు, బోర్గం సర్పంచ్ వాణి సాయి రెడ్డి తాటి బెల్లం సర్పంచ్ సునీత నరసయ్య, బాగేపల్లి సర్పంచ్, కూనేపల్లి సర్పంచి రోడ్డు విజయ లింగం, కళ్యాపూర్ సర్పంచ్ నిరంజని సాయిలు, దూపల్లి సర్పంచ్ శనిగరం సాయి రెడ్డి, మాల మహానాడు నాయకులు సైదులు, సంతోష్, మల్ల సాయిలు, ప్రేమ్ కుమార్, నీరెడ్డి సాయిలు, పిల్లల ప్రవీణ్, రెంజల్ మాజీ జడ్పిటిసి నాగభూషణ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ బి. కవిత, తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్‌నగరంలోని పాముల బస్తిలో మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి సంఘ సభ్యులందరూ ఘన నివాళులు అర్పించారు. ఈ సమావేశంలో జిల్లా మాల మహానాడు ఉపాధ్యక్షులు, పాముల బస్తి మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు బత్తుల కిష్టయ్య మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కుల నిర్మూలన, అస్పృశ్యత నివారణకోసం నిరంతరం పోరాడాడని, ఆర్థిక సమానత్వం, హక్కులకోసం తన ఆరోగ్యాన్ని, తన కుటుంబాన్ని లెక్క చేయకుండా భారతదేశానికి రాజ్యాంగాన్ని రచించారు అని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘ జనరల్ సెక్రెటరీ బాలకృష్ణ. కోశాధికారి కొప్పు చంద్రశేఖర్. కొప్పు చంద్రమోహన్, సిద్దం సత్యనారాయణ ,లింగం, శ్రీనివాస్, కిరణ్, లక్ష్మి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ వ్యాపార సముదాయం ముందు ఉన్న రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. భారత రాజ్యాంగం రూపకల్పనలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషిని పలువురు కొనియాడారు. అంబేద్కర్ కృషి వాళ్లే అనగారిన వర్గాలకు రిజర్వేషన్ల ఫలాలు దక్కినట్లు పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు మైలారం సుధాకర్, ఉప సర్పంచ్ పాలపు చిన్న గంగారం, పంచాయతీ కార్యదర్శి శాంతి కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంకేట రవి, కాంగ్రెస్ నాయకులు బుజ్జి మల్లయ్య, పాలెపు నరసయ్య, నిమ్మ రాజేంద్రప్రసాద్, సుంకేట శ్రీనివాస్, వేములవాడ జగదీష్, సాయి గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: మండలకేంద్రంలోని టీయూలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఎస్సీ సెల్ డైరెక్టర్ డాక్టర్ భ్రమరాంబిక ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్. సిహెచ్. అరతి హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ సిహెచ్ ఆరతి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం ఈ ప్రపంచానికే ఆదర్శమని, స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం మూల స్తంభాలుగా రాజ్యాంగాన్ని రూపొందించారని పేర్కొన్నారు. ఈ రాజ్యాంగం వల్ల దేశంలోని అన్ని వర్గాల ప్రజలు కుల,మత,భేదం లేకుండా విద్య వైద్య ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక రంగాలలో అభివృద్ధి చెందడానికి బాటలు వేశారని అన్నారు. అతిథిగా హాజరైన అర్థశాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ .ఏ పున్నయ్య మాట్లాడుతూ అంబేద్కర్ దార్శనికతతో విద్యారంగానికి అధిక ప్రాధాన్యత కల్పించారని, అంబేద్కర్ దూరదృష్టితోనే ఈనాడు అనేకమంది దళిత ఆదివాసి గిరిజనులు, మైనార్టీలు విద్యనభ్య సిస్తుడని పేర్కొన్నారు. ఒక దేవాలయం కంటే ఒక గ్రంథాలయ నిర్మాణం ఎన్నో లక్షల రెట్లు గొప్పదని, గ్రంథాలయం దేశాన్ని మార్చే మహా వీరుల్ని సృష్టిస్తుందని అనేక గ్రంథాలయాలకు శంకుస్థాపన చేయించినారని పేర్కొన్నారు. ప్రొఫెసర్.కే. రవీందర్ రెడ్డి ప్రసంగిస్తూ ప్రపంచ దేశాలలోనే గొప్ప రాజ్యాంగాన్ని భారతదేశం కలిగి ఉన్నదని ఎలాంటి విపత్కర పరిస్థితినైనా ఎదిరించే శక్తి భారతదేశ పౌరులకు రాజ్యాంగం కల్పించిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మావురపు సత్యనారాయణ, డాక్టర్ నందిని, డాక్టర్ నీలిమ, డాక్టర్ సంపత్, డాక్టర్ జమీల్, డాక్టర్ స్వామి, డాక్టర్ కిరణ్ రాథోడ్, సూపరిండెంట్ ఉమారాణి, కేర్ టేకర్ సుధీర్ విద్యార్థులు పాల్గొన్నారు.



కంఠేశ్వర్ : పూలమాలవేస్తున్న బీఎల్ఎఫ్ నాయకులు

జక్రాన్‌పల్లి: మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో సర్పంచ్ లత దేవారాజ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పోతే రాజు,. మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.



ఆర్మూర్‌లో...



.డిచ్‌పల్లి : టీయూలో ..



నిజామాబాద్‌సిటీ : పాముల బస్తీలో..



డిచ్‌పల్లి : పూలమాల వేస్తున్న దళిత సంఘం నాయకులు



కమ్మర్‌పల్లిలో...



సిరికొండలో...



జక్రాన్‌పల్లిలో...



కంఠేశ్వర్: నివాళ్లు అర్పిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
గురువారం | డిసెంబర్ 07, 2023 | www.navatelangana.com

వికలాంగుల హక్కుల చట్టం సభ్యులకు ఘన సన్మానం

నవతెలంగాణ-రెంజల్



మండలంలోని బోర్గం గ్రామానికి చెందిన వికలాంగుల హక్కుల చట్టం సభ్యులు అశ్వక్ హైమద్‌ను జిల్లా జడ్జి పద్మావతి, జిల్లా సంక్షేమ అధికారిని రసూల్‌బి శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానం చేశారు. అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం పురస్కరించుకొని స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. వికలాంగుల సమస్యలపై పోరాటం చేస్తున్న అశ్వక్ హైమద్ ను వారు కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్, స్నేహ సొసైటీ చైర్మన్ సిద్దయ్య, తదితరులు పాల్గొన్నారు

సీఎం రేవంత్‌ను కలిసిన లండన్ కాంగ్రెస్ ఓవర్సీస్ అధ్యక్షులు సుధాకర్ గౌడ్

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చి నేడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయబోతున్న రేవంత్ రెడ్డిని హైదరాబాద్‌లోని ఎల్లా హెూటల్లో లండన్ కాంగ్రెస్ పార్టీ ఓవర్ సీస్ అధ్యక్షుడు నిజామాబాద్ జిల్లా వాసి ఆర్.సుధాకర్ గౌడ్ ఇటీవల కలిసి అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో చతికిలబడ్డ కాంగ్రెస్ పార్టీని గెలిపించడం గొప్ప విషయమని అన్నారు. పార్టీకి మళ్ళీ జీవం పోయడం రేవంత్‌రెడ్డి వల్లనే సాధ్యమైందని కొనియాడారు. ప్రముఖులు మంతని శ్రీధర్ బాబు, కొండా సురేఖ, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, మధుయాష్కిగౌడ్, మహేష్ కుమార్ గౌడ్, తదితరుల ను కలిసి అభినందనలను తెలియజేశారు.

అటవీ భూమిని చదును చేసిన వారిపై కేసు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్ వాయి ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని డిచ్‌పల్లి మండలంలోని నడిమి తండాకు చెందిన లకావత్ మొజీరామ్, లకావత్ గజను లాలూ, లకావత్ నారాయణపై అటవీ భూమి చదును చేసినందుకు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ మహేష్ తెలిపారు. అక్రమంగా అటవీ భూమి ని చదును చేశారని ఫారెస్ట్ సెక్షన్ ఆధికారి బి. మానస బుధవారం డిచ్ పల్లి పోలిస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని అన్నారు. కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి జ్యూడిషియల్ రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై మాహేష్ తెలిపారు.

బాలల పరిరక్షణ మన అందరి బాధ్యత

- ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీదేవి

నవతెలంగాణ-బాల్కొండ

బాలల హక్కులకు భంగం వాటిల్లకుండా చూడవలసిన బాధ్యత అందరిదీ అని ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బుధవారం జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ బాలల హక్కులు, బాల్య వివాహ నిరోధక చట్టం, అక్రమ రవాణా, బాలలపై జరిగే లైంగిక వేధింపులను అరికట్టాలని కోరారు. అలాగే సేఫ్ టచ్, గుడ్ టచ్ , బ్యాడ్ టచ్ మీద విద్యార్థులకు అవగాహన కల్పించారు. హెల్ప్ లైన్ నెంబర్ 1098, 100 డయల్ ద్వారా ఆపదలలో ఉన్నప్పుడు సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో ఐసిపిఎస్ స్పెషల్ వర్కర్స్ సునీత, సాయికుమార్, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీదేవి

నలంద పాఠశాలలో ఈ అభ్యాస్ రాష్ట్రస్థాయి పరీక్ష



నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలోగల నలంద ఐఐటి పాఠశాలలో ఈ- అభ్యాస అకాడమీ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్ర స్థాయి పరీక్ష నిర్వహించారు. (అర్యబట్ట మెంటల్ ఎబిలిటీ టెస్ట్) విద్యార్థుందరికీ సాంప్రదాయ సబ్జెక్టుతోపాటు నేటి ఆధునిక ప్రపంచానికి తగినట్టుగా గణితం, ఎబిలిటీ, విజ్ఞాన, లాజికల్ ప్రాబ్లం సాధన పరిపూర్ణత సాధించేవిధంగా నలంద యాజమాన్యం ప్రసాద్, సాగర్ కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ పరీక్షను అక్షయ్, హనుమాన్లు, ప్రవీణ్ ఒలంపియాడ్ ఐఐటి ఇంచార్జ్ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ధన్‌పాల్‌కు శుభాకాంక్షల వెల్లువ



ఎంఎల్ఏ ధన్‌పాల్‌ను సన్మానించిన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యేగా ధన్‌పాల్ సూర్యనారాయణగుప్త ఎన్నిక కావడం పట్ల బిజెపి శ్రేణులతో పాటు, నిజామాబాద్ నగరవాసులు, సూర్యనారాయణ గుప్తకు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని 24వ డివిజన్ గాయత్రి నగర్ సాయి నగర్ కాలనీకి చెందిన శ్రీ శ్రీ మహా విష్ణు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు శాలువాలతో సన్మానించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్నేళ్లుగా వస్త్ర వ్యాపారం చేస్తూ చారిటబుల్ ట్రస్ట్ పేరిట ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతూ ఎల్లప్పుడూ సామాన్య వ్యక్తిగా ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలు చేపట్టారన్నారు. అర్బన్ ఎమ్మెల్యేగా ఎన్నిక కావడం పట్ల హర్షంణీయమని అన్నారు. ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తనపై ఉంచిన నమ్మకానికి అనుగుణంగా తాను పనిచేస్తానని నగర అభివృద్ధి తో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఇప్పకాయల సుమిత్ర, కిషోర్, శ్రీ శ్రీ మహా విష్ణు గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు రమాదేవి, సాగరిక, మహేశ్వరి, సుష్మ, గౌరవ సలహాదారులు నక్క సునంద , కొండూరు సువర్ణ, బెజ్జంకి లలిత, దావత్ నరసవ్వ, ప్రియాంక, తోకల లక్ష్మి, అలాగే కాలనీ సభ్యులు జగదీష్, లక్ష్మణ్, తోకల భోజన్న, నక్క రాకేష్, ముల్లె శ్రీనివాస్, అరుణ్, రవి, రవి, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి నర్సరీలో పదివేల మొక్కలు పెంచాలి

- ఇన్‌ఛార్జి ఎంపీడీవో బ్రహ్మానందం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని ప్రతి గ్రామపంచాయతీలో నర్సరీలో పదివేల మొక్కలు పెంచాలని ఇన్చార్జ్ ఎంపిడిఓ బ్రహ్మానందం అన్నారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ఎంపీడీవో బ్రహ్మానందం మాట్లాడుతూ వచ్చే వానాకాలం కోసం ప్రతి గ్రామపంచాయతీ నర్సరీలో పదివేల మొక్కలు పెంచే విధంగా ఏర్పాట్లు చేయాలని ఉపాధి హామీ సిబ్బందికి సూచించారు. అన్ని గ్రామాలలో మురికి కాల్వలు శుభ్రం చేయాలని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. కార్యక్రమంలో ఏపీఓ రవి టెక్నికల్ అసిస్టెంట్ రాంబాబు అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీవో బ్రహ్మానందం

10 అథ్లెటిక్స్



మాట్లాడుతున్న డాక్టర్ శ్రీనునాయక్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 10న పాలిటెక్నిక్ క్రీడా మైదానంలో అథ్లెటిక్స్ నిర్వహించనున్నట్లు మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ శీను నాయక్, జనరల్ సెక్రటరీ బద్దం గోపిరెడ్డి తెలిపారు. బుధవారం నిజామాబాద్ నగరంలోని ప్రెస్‌క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశం లో వారు మాట్లాడుతూ.. ఈ అథ్లెటిక్స్ పోటీలో 100 మీటర్, 200 మీటర్, షాట్‌పుట్, డిస్క్ త్రో, లాంగ్ జంప్, 5 కిలోమీటర్ విభాగంలో నడక, రన్నింగ్ ఎంపిక పోటీలు ఉంటాయని అన్నారు. ఈ పోటీలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో ఎంపిక అయిన క్రీడాకారులను త్వరలో హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఆర్గనైజింగ్ సెక్రటరీ 9440007576, ప్రధాన కార్యదర్శి 9949585065 ఫోన్ నెంబర్ లకు సంప్రదించాలని అన్నారు. నేషనల్స్ ఫిబ్రవరి 8 నుండి 11 వరకు గచ్చిబౌలి స్టేడియం హైదరాబాద్‌లో నిర్వహిస్తారని తెలిపారు.

తెలంగాణ సీఎంగా రేవంత్‌రెడ్డి నియామకం హర్షనీయం

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోత్కూరి నవీన్‌గౌడ్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ రాష్ట్ర ముడవ ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ పార్టీ టిపిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డిని పార్టీ హై కమాండ్ ఏకవాక్య తీర్మానంతో ఎంపిక చేయడం హర్షణీయమని ఇందల్ వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోత్కూరి నవీన్ గౌడ్ అన్నారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎంతో ప్రజాకర్షణ గల నేత రేవంత్ రెడ్డి అని, అలాంటి నాయకుడికి సీఎం బాధ్యతలు అప్పగించిన అధిష్టానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని, ప్రజల ఆకాంక్షలను నెరవే ర్చేందుకు కాంగ్రెస్ పార్టీ దీర్ఘ దృష్టితో ముందుకెళు ందని ధీమా వ్యక్తం చేశారు.

ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలతో పాటు ప్రజలకు కావలసిన సంక్షేమం, అభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళ్తుందని సూచించారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గంలో అన్నీ మండలాలు, గ్రామాలు కొత్త పుంతలో పురోగతిస్తాయని ఆశాభావాన్ని నవీన్ గౌడ్ వ్యక్తం చేశారు. సీఎంగా రేవంత్‌రెడ్డి పేరును ప్రకటించడంతో పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

గుర్తు తెలియని మృత దేహం లభ్యం

నవతెలంగాణ-సిరికొండ

మండలంలోని కొండూర్ గ్రామ శివారులో గుర్తు తెలియని మృత దేహంలభ్యమైంది. ఎస్ఐ రమేష్ వివరాల ప్రకారం... 60 నుండి 65 మధ్య వయస్సు గల వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతి చెంది వారం నుండి పది రోజులు కావస్తుంది. గుర్తించలేకుండా బాడీ కుళ్ళిపోయింది. పోస్టుమార్టం నిమిత్తం జిల్లాకేంద్ర ఆస్పత్రికి తరలించినట్టు ఎస్ఐ తెలిపారు.

మహపరినిర్వాన్ దివాస్



నివాళ్లు అర్పిస్తున్న నాయకులు

నవతెలంగాణ-కామారెడ్డి

సామాజిక సమరసత వేదిక కామారెడ్డి ఆధ్వర్యంలో డా.బాబా సాహెబ్ అంబేద్కర్ మహాపరినిర్వాన్ దివాస్‌ను బుధవారం నిర్వహించారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించిన వ్యక్తి, రాజ్యాంగ పితామహుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అంటరానితనం అనే సామాజిక దురాచారాన్ని నిర్మూలించడానికి, లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడానికి, దేశంలోని దళితుల ఆర్థిక సామాజిక అభ్యున్నతికి కృషి చేశాడని సామాజిక సామరసత వేదిక గౌరవాధ్యక్షులు రామచంద్రం అన్నారు. స్వాతంత్ర్యనంతరం భారత రాజ్యాంగాన్ని రూపొందించిన కమిటీలోని ఏడుగురు సభ్యులలో ఆయన ఒకరు అని, అతని జ్ఞాపకశక్తిని గౌరవించడానికి, అతని మరణ వార్షికోత్సవం సందర్భంగా అతను తీవ్రంగా విశ్వసించిన సూత్రాలను రక్షించడానికి అతని స్ఫూర్తిదాయకమైన వ్యక్తి అని జిల్లా సంయోజకులు బాలరాజుగౌడ్ అన్నారు.

నిరుపయోగంగా క్రీడా ప్రాంగణాలు

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత పాఠశాలల్లో ఈజీఎస్ పథకం కింద క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేశారు. ఒక్కొక్క క్రీడా ప్రాంగణానికి సుమారు 6 లక్షల రూపాయలు నిధులను వెచ్చించారు. పాఠశాలలో క్రీడా ప్రాంగణమని బోర్డులు ఏర్పాటు చేశారే తప్ప బాల బాలికలకు మాత్రం ఏ ఒక్క ఆటను కూడా క్రీడ ప్రాంగణంలో ఆడించడం లేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చదువుతోపాటు క్రీడలు కూడా ముఖ్యమేనని అటు ఉపాధ్యాయులు ఇటు ప్రజాప్రతినిధులు చెబుతున్నారు తప్ప ఆటలకు ప్రాధాన్యత ఇవ్వడంలేదని ఆరోపణల ఉన్నాయి. వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో ఆటలు ఆడటం లేదు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.



ఆర్టీసీలో అప్రెంటీస్ ధరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆర్టీసీ ఆదిలాబాద్ రీజియన్‌లో ఐటీఐ అప్రెంటీస్ చేయడానికి అర్హత గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు డిపో మేనేజర్ కల్పన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐటీఐ డీజిల్ మెకానిక్ ట్రేడ్ కోర్స్ పూర్తిచేసిన ఉమ్మడి జిల్లా అభ్యర్థులు జిల్లాలోని ఆయా డిపోలలో అప్రెంటీస్ షిప్ చేయుటకు ఆసక్తిగల అభ్యర్థులు డబ్ల్యూడబ్ల్యూ డబ్ల్యూ.అప్రెంటీస్‌షిప్ఇండియా.ఓఆర్జీ వెబ్‌సైట్‌లో ఈనెల 15 లోపు తమ అర్హత వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను మెరిట్ రిజర్వేషన్ ప్రతిపాదికన ఎంపిక చేసి ఆదిలాబాద్ రీజియన్ పరిధిలోని ఆరు డిపోలలో అవసరం మేరకు ఐటీఐ అప్రెంటీస్ షిప్ మేరకు కేటాయించడం జరుగుతుందని పేర్కొన్నారు.

ఓటరు నమోదుపై విస్తృత అవగాహన కల్పించాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్
- ఎన్నికల స్ట్రాంగ్ రూమ్‌లను రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి కలెక్టరేట్ లోని ఎన్నికల స్ట్రాంగ్ రూమ్ లను బుధవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పరిశీలించారు. ఇటీవలజరిగిన శాసనసభ ఎన్నిలకు సంబంధించి జిల్లాలోని ఎల్లారెడ్డి, కామారెడ్డి, జుక్కల్ నియోజకవర్గాలలో వివి.ప్యాట్ లో పోలైన ఓటు స్లిప్పులను ఇక్కడ భద్రపరిచినట్లు పేర్కొన్నారు. అనంతరం కలెక్టరేట్‌లోని మినీ సమావేశమందిరంలో త్వరలో స్థానిక సంస్థలకు జరగబోయే ఎన్నికల దృష్ట్యా నూతనంగా ఓటరు నమోదుపై విస్తృత అవగాహన నిమిత్తం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన యువతి, యువకులు ఆన్లైన్ ద్వారా కొత్త ఓటర్లుగా నమోదు చేసుకునేలా అవగాహన కలిగిస్తూ ప్రోత్సహించాలని కోరారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పుల కోసం బూతులెవల్ అధికారులకు దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. 2024 జనవరి 6న ముసాయిదా జాబితా ప్రకటన ఉంటుందని, 2024 ఫిబ్రవరి 8న తుది ఓటరుజాబితా ప్రకటించనున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రభాకర్ రెడ్డి, బాలరాజు, జాఫర్ ఖాన్, రషీద్ ఖాన్, కాసీం అలీ, కామారెడ్డి ఆర్డిఓ శ్రీనివాస్ రెడ్డి, ఎన్నికల విభాగం అధికారులు అనిల్ కుమార్, ఇందిరా ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్



స్ట్రాంగ్‌రూంను పరిశీలిస్తున్న కలెక్టర్, పార్టీల ప్రతినిధులు

తొలిమెట్టుపై ఉపాధ్యాయులకు శిక్షణ

నవతెలంగాణ-ముధోల్

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తొలిమెట్టుపై ఉపాధ్యాయులకు బుధవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని అన్ని పాఠశాలల సముదాయ పరిధిలోని ఉపాధ్యాయులకు రెండు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం ఉంటుందని ఎంఈఓ జి. మైసాజి తెలిపారు. మొదటి రోజు 50శాతం ఉపాధ్యాయులకు విద్యార్థులకు కనీస సామర్థ్యాలు, తరగతి స్థాయి సామర్థ్యాలు ఎలా సాధించాలో శిక్షణలో పలు సలహాలు సూచనలు ఇచ్చారు. ఎఫ్ఎల్ఎన్‌లో భాగంగా శిక్షణ తరగతులు నిర్వహించి విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని వెల్లడించారు. కార్యక్రమంలో ఏఎంఓలు నర్సయ్య, వనజ, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అమీర్ కుసురు, నరసింహ చారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాసర అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-బాసర

శ్రీజ్ఞాన సరస్వతిదేవి అమ్మవారిని బుధవారం ముధోల్ నూతన ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి చేరుకున్న వీరిని ఆలయ అధికారులు అర్చకులు మంగళ వాయిద్యాలుతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. అమ్మవారి సన్నిధిలో ఎమ్మెల్యేచే ఆలయా అర్చకులు ప్రత్యేక కుంకుమార్చన పూజ జరిపించి హారతినిచ్చి ఆశీర్వదించారు. ఆలయ చైర్మెన్ శరత్‌పాటక్, ఆలయ ఈఓ విజయ రామారావు, ఎమ్మెల్యే రామారావు పటేల్ శాలువాతో సత్కరించి అమ్మ వారి ఫోటోను, ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే స్థానిక అతిథి గృహంలో విలేకరులతో మాట్లాడుతూ అమ్మవారి ఆలయాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పర్యాటక నిధులతో అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముధోల్ నియోజకవర్గం అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల బీజేపీ కార్యకర్తలు పార్టీ నాయకులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే పర్యటన దృష్టిలో ఉంచుకొని ఎస్సై గణేష్ బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు మాజీ జెడ్పీటీసీ రాజేశ్వర్, సతీశ్వర్ రావు, జెడ్పీటీసీ వసంతా రమేష్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి సాయినాథ్ పటేల్, రమేష్, సాయినాథ్ ఆయా గ్రామాల ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

హెవీ మోటర్ వెహికల్ ట్రైనింగ్ నూతన బ్యాచ్ ప్రారంభం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

టీఎస్‌ఆర్టీసీ ఆదిలాబాద్ డిపోలో హెవీ మోటర్ వెహికల్ డ్రైవర్స్ ట్రైనింగ్ మరో బ్యాచ్ 2024 జనవరి 1 నుంచి ప్రారంభించనున్నామని డిపో మేనేజర్ కల్పన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు హెవీ మోటార్ డ్రైవింగ్ నేర్చుకోవడానికి ఆదిలాబాద్ డిపో కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ఈ ట్రైనింగ్ ప్రోగ్రాం 30 రోజుల పాటు ఉంటుందని పేర్కొన్నారు. దీనికి ఫీజు రూ.15వేల 600 ఉంటుందని ఆసక్తిగల అభ్యర్థులు తప్పనిసరిగా లైట్ మోటర్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. మరిన్ని వివరాలకు ఆదిలాబాద్ డిపో సేఫ్టీ డ్రైవింగ్ ఇన్స్‌పెక్టర్ యూసుఫ్ సెల్‌ఫోన్ నెంబర్ 7382840349 సంప్రదించాలని సూచించారు.

అరుణాచల గిరి ప్రదక్షణకు ఆర్టీసీ టూర్ ప్యాకేజీ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఈ నెల 24న అరుణాచలం గిరి (కానిపాకం, వేలూరు) పుణ్యక్షేత్రం వెళ్లే ప్రయాణికుల కోసం ఆర్టీసీ టూర్ ప్యాకేజ్ రూ.5వేల ముందస్తు రిజర్వేషన్ నేటి నుంచి ప్రారంభమవుతుందని ఆదిలాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ కల్పన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముందస్తు రిజర్వేషన్ కొరకు బస్ స్టేషన్ ఆదిలాబాద్ రిజర్వేషన్ కౌంటర్ లేదా డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఆర్టీసీఆన్‌లైన్.ఇన్‌లో రిజర్వేషన్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. వివరాలకు 7382800975, 7382840334 నెంబర్ కు సంప్రదించాలన్నారు.

ప్రమాదవశాత్తు గోదావరిలో మునిగి యువకుడి మృతి

నవతెలంగాణ-బాసర

ప్రమాదవశాత్తు గోదావరిలో మునిగి యువకుడి మృతి చెందిన సంఘటన బాసర గోదావరి నది వద్ద బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సరస్వతిదేవి అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తుడు బుధవారం గోదావరిలో స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందాడు. మేడ్చల్ జిల్లా గజ్జుల తండాకు చెందిన వరుసకు బావ బామ్మర్దులైన శ్రీనివాస్, మృతుడు నాగరాజు గోదావరిలో స్నానానికి వెళ్లారు. మొదట గుండు గీయించుకున్న మృతుడు నాగరాజు(35) గోదావరిలో దిగి ప్రమాదవశాత్తు మునిగి చనిపోయాడు. అక్కడే ఉన్న మృతుడి బావ శ్రీనివాస్ కాపాడండి అంటూ ఆర్తనాదాలు చేసిన ఎవరు పట్టించుకోలేదని స్థానికంగా గజ ఈతగాళ్లు ఉంటే నైనా తన బామ్మర్ది బతికి ఉండేవాడని వాపోయాడు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని గజ ఈతగాళ్ల సాయంతో వెలికి తీయించి పోస్టుమార్టం నిమిత్తం భైంసా ఏరియా ఆస్పత్రికి తరలించారు. అతని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై గణేష్ తెలిపారు.